విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 20, జనవరి -2025 4 పేజీలు

షాదీమంజిల్ పనులను వెంటనే పూర్తిచెయ్యాలి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వెంకటేశ్వరపురం, జనార్దన్ రెడ్డి కాలనీ 54 డివిజన్లోని గత 15 ఏళ్ల క్రితం టిడిపి హయాంలో షాదీమంజీల్ పనులను పూర్తి చేస్తామని చెప్పి శంకుస్థాపన చేసిన మినిస్టర్ నారాయణ వాగ్దానాలు చేశారు. అయితే కేవలం ఆ షాది మంజిల్ పిల్లర్లు కు మాత్రం పరిమితం అయింది దీని గురించి పట్టించుకోని షాదిమంజీల్‌లో పూర్తి చేయాలని అనేక సార్లు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేశారు. అయితే గత వైసీపీ ప్రభుత్వంగాని ఇప్పుడున్నటిడిపి అధికారలోకి వచ్చిన తర్వాత నారాయణ సొంత నిధులతో షాది మంజిల్ పనులను పూర్తి చేస్తామని చెప్పి వాగ్దానాలు చేశారు ఇప్పటివరకు దాని గురించి పట్టించుకునే దాఖలాల్ లేదు ఇక్కడ దాదాపు 12 వేల మంది ముస్లిం కుటుంబాలు నివసిస్తున్నాయి. ఇక్కడ రోజువారి కూలీ పనులు చేసుకునే వాళ్ళు ఏదైనా చిన్నపాటి ఫంక్షన్ చేసుకోవాలన్న అనేక

2

దాడులు చేయడమే చంద్రబాబు పాలన నైజం

నెల్లూరు జిల్లా వైసిపి అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శ

విశాలాంధ్ర -కావలి : చంద్రబాబు, లోకేష్‌లు వైసిపి నాయకులు, కార్యకర్తలపై విచ్చలవిడిగా దాడులు చేయిస్తున్నారని, దాడులు చేయడమే పాలనగా భావిస్తున్నారని నెల్లూరు జిల్లా వైసిపి అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. కావలిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధి సంక్షేమాన్ని విస్మరించి దాడులు చేయడం నిత్య కృత్యంగా, ఆనవాయితీ మారిపోయిందని అన్నారు. బాహాటంగానే మాది రాజకీయ పరిపాలన అని, రెడ్ బుక్ రాజ్యాంగంఅని, కక్ష్య సాధింపులే మాకు ముఖ్యం అని చెబుతున్నారన్నారు. టిడిపి నాయకుల దాడిలో గాయాలైన వైసిపి నాయకుడు చికిత్స కోసం కావలిలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి వస్తే, ఇదే ఆస్పత్రి ప్రాంగణంలో టిడిపి నాయకులు వచ్చి ఆయనపై మళ్లీ దాడి చేయడం దారుణమన్నారు. టిడిపి నాయకులు ఏ స్థాయిలో వైసిపి నాయకులపై బరితెగించి రెచ్చిపోతున్నారంటే దెబ్బలు తిని ఆస్పత్రికి వస్తే మళ్లీ అక్కడికే వచ్చి దాడులు చేస్తున్నారని, అన్యాయం జరిగిందని రక్షణ కల్పించమని పోలీస్ స్టేషన్ కు వెళ్లితే అక్కడకు వచ్చి దాడులు చేస్తున్నారని అన్నారు. ఇంతటి దారుణమైన దౌర్భాగ్యమైన పరిస్థితులు గతంలో ఎన్నడూ లేవన్నారు. కావలి నియోజకవర్గంలోని బోగోలు మండలం ఏనుగులు బావి పంచాయతీ కోళ్లదిన్నె గ్రామంలో టిడిపి నాయకులు దాడిలో తీవ్రగాయాలై కావలి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వైసిపి నాయకుడు పల్లెబోయిన శ్రీనివాసులురెడ్డి దంపతులు చెబుతున్న విషయాలు వింటుంటే కన్నీళ్లు వస్తున్నాయని అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన ఈ ఏడు నెలల కాలంలో గ్రామంలో ఎంతటి దయనీయమైన జీవితాన్ని గడిపారో, కక్ష్య సాధింపు చర్యల్లో భాగంగా గ్రామంలోని టిడిపి నాయకులు ఎన్నిరకాలుగా హింసించారో వర్ణణాతీతం అని పేర్కొన్నారు. కేవలం ఏడు నెలల కాలంలో కూటమికి ఎందుకు ఓటు వేశామా అని ప్రజలు ఆవేదన, ఆందోళన చెందే పరిస్థితి వచ్చిందంటే చంద్రబాబు దుర్నీతి పాలన ఎలా ఉందో అందరూ ఆలోచించాలన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైసిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. టిడిపి నాయకులు దాడులు చేయడం, పోలీసుల చేత కొట్టించడం, ఆస్తులు లాక్కోవడం, వ్యాపారాలను దెబ్బకొట్టడం, వృత్తులను ధ్వంసం చేయడం...ఇలా ఎన్నిరకాలుగా దమనకాండను కొనసాగించాలో అన్ని

2

ప్రకృతి సోయగం.. నయనానందకరం

విశాలాంధ్ర- కావలి రూరల్: సాయం సంధ్య వేళల్లో సూర్యుడు పడమటి దిక్కున అస్తమించే దృశ్యాన్ని చూస్తే మనకు రెండు కళ్ళు చాలవు.. ఆహా ఏమి అందం.. మనస్సును ఉత్తేజపరిచే దృశ్య రూపమే ఈ అపురూప చిత్రం.. పచ్చటి పంట పొలాల్లో ఎర్రటి కాంతులతో పడమటి దిక్కున అస్తమిస్తున్న సూర్యుడును చూస్తే మనస్సు వినీలాకాశంలో తేలాడుతుంది..ఆ ప్రకృతి సోయగాలను తనివి తెర చూడాలనిపిస్తుంది. ప్రకృతిని మించిన అందం ప్రపంచంలో ఎంత ఎతికిన సమస్త భూమండలంలోనే లేదనటంలో అతిశయోక్తి కదేమో!.. మనస్సును రంజింప చేసిన ఈ దృశ్యం చాలా అరుదుగా కనిపిస్తుంది.. ప్రకృతిని మించిన అందం ముందు ఈ ప్రపంచంలోనే కనిపించదు అని చెప్పడంలో ఇంతకన్నా సాక్ష్యం ఏముంది..

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలి :ఎస్ఐ రాకేష్

విశాలాంధ్ర -మనుబోలు: క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని మనుబోలు ఎస్సై శివ రాకేష్ పేర్కొన్నారు. గత వారం రోజులుగా ఎన్ఎస్ఆర్ సంక్రాంతి క్రికెట్ లో భాగంగా ఫైనల్లో మనుబోలు గ్రౌండ్ జట్టుపై కొమ్మలపూడి జట్టు ఘనవిజయం సాధించింది. మనుబోలు ఎస్ఐ శివ రాకేష్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ గెలుపు ఓటమిలో దైవ దినం అన్నారు. గ్రామీణ స్థాయి క్రీడలు నిర్వహిస్తే క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసే అవకాశం ఉందని అన్నారు. క్రీడాకారులు మరిన్ని విజయాలు సాధించి జిల్లా రాష్ట్ర స్థాయిలో పోటీ పడాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థ చైర్మన్ కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. రాబోయే రోజుల్లో మరింత పెద్ద టోర్నమెంటు నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు.బల్లా హరిమాట్లాడుతూ ఎన్ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారపురెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. యువత విద్యతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. గత కొద్దిరోజులుగా హొరాహొరీగా సాగిన పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. అనంతరం మేన్ అఫ్ ది మ్యాచ్ మెన్ అఫ్ ది సీరియస్ బెస్ట్ బౌలర్ బెస్ట్ బ్యాట్స్మెన్ బహుమతులను అతిథులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముంగర విజయ భాస్కర్ రెడ్డి, దండు చంద్రశేఖర్ రెడ్డి, రాయపాటి కిరణ్, శివుడు రాజా, జనసేన మండల అధ్యక్షులు ప్రసాద్ ,రమేష్ రెడ్డి, అంబటి శ్రీనివాసులు రెడ్డి ,చల్ల గిరి ప్రసాద్, సాని వెంకట రమణయ్య ,పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

యువతలో క్రీడాస్ఫూర్తి అవసరం : వేమిరెడ్డివిజయభాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రస్తుత తరుణంలో యువతలో క్రీడా స్ఫూర్తి అవసరమని, వారిలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు కృషి చేస్తున్న నందమూరి బసవ తారకం కమిటీ నిర్వాహకులు అభినందనీయులని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం ఇందుకూరుపేట మండలం పల్లిపాడు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నందమూరి బసవ తారకం మెమోరియల్ కమిటీ, నారాయణ రెడ్డిపేట ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా విచ్చేసిబహుమతులు ప్రధానం చేశారు ఈ సందర్భంగా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ 38 ఏళ్లుగా నందమూరి బసవతారకం పేరుతో క్రికెట్ టోర్నమెంట్లు నిర్వ హించడం గొప్ప విషయం అన్నారు.యువకులు ఉత్సాహంగా ఇటువంటిక్రీడా పోటీలలో పాల్గొనడంద్వారా వారికి మానసి కల్లాసంతోపాటు ఆత్మస్థైర్యం పెంపొందుతుందన్నారు. నారాయణ విద్యా సంస్థల్లో సైతం ఈ ఏడాది నుంచి విద్యార్థులకు పలు క్రీడా పోటీలలో శిక్షణ ఇస్తున్నామన్నారు.(కీడా పోటీల కమిటీ వ్యవ స్థాపకులు జానగిరిబాబు మాట్లాడుతూనందమూరి బసవతారకం పేరుతోగత38సంవత్సరాలుగా క్రికెట్ టోర్నమెంట్లను నిర్వహిస్తున్నామన్నారు మండల స్థాయి నుండి జిల్లాస్థాయి రాష్ట్ర స్థాయి నిర్వహించామని నేడుదక్షిణ భారతదేశ స్థాయిలో టోర్నమెంట్నునిర్వహించడంజరిగిందన్నారు.వివిధ రాష్ట్రాల నుండి క్రీడాకారులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరిచారని తెలిపారు.అనంతరం విన్నర్స్ గా నిలిచిన ఏడో మైలుకు చెందిన ఎన్ఎస్ఆర్ సీసీజట్టుకు,అలాగే పున్నూరుకు చెందిన రన్నర్స్ గా నిలిచిన జట్టుకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు ఈ కార్యక్రమంలో ఒకటో డివిజన్ కార్పొరేటర్జాన నాగరాజు బాలకృష్ణ అసోసియేషన్ అధ్యక్షుడు మంచి కంటి సుధాకర్, కమిటీ సభ్యులుమునగాలరంగారావు, కోవూరు మధు, రాజగోపాల్ రెడ్డి, కిషోర్ బాబు, కే సుదర్శన్ రెడ్డి, గంగాధర్, రాజగోపాల్ రెడ్డి గ్రామపెద్దలు క్రీడాకారులు తెలుగుదేశం పార్టీనాయకులు స్థానికులుపెద్దసంఖ్యలోపాల్గొన్నారు.

చంద్రబాబు పాలన నైజం

(మొదటి పేజీ తరువాయి)

రకాలుగా చేస్తూనే ఉన్నారన్నారు. అధికారం ఎవ్వరికీ శాశ్వితం కాదు. పోలీసులు అండదండలు లేకుండా టిడిపి నాయకులు ధైర్యంగా గ్రామాల్లో స్వేచ్ఛగా తిరగగలరా, మనుగడ సాగించగలరా అని ఆయన సవాల్ చేశారు. పోలీసులు అధికారులు టిడిపి నాయకులను ప్రసన్నం చేసుకోవడానికి ఎగిరెగిరి పడుతున్నారని, వైసిపి అధికారంలోకి రాగానే వారి పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో తలుచుకుంటేనే జాలి వేస్తుందన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులకు చెందిన ఎన్ని కుంటుబాలను క్షోభకు గురి చేశారో, వారందరి ఆత్మభిమానం గర్వపడేలా దుర్మార్గమైన దుష్ట సాంప్రదాయానికి పాల్పడిన టీడీపీ నాయకులను, వారి వెనుక ఉన్న వ్యక్తులను, వారికి అండగా ఉన్న పోలీసు అధికారులను వదిలిపెట్టమని హెచ్చరించారు. తాజా సంఘటనలో దాడి చేసిన వారు ఇద్దరు, దాడి చేయించుకొని బాధితులైన వారు 8 మంది పై కేసులు బనాయించారని అన్నారు. దాడి చేసిన వారిని రాచ మర్యాదలతో వలిలేశాసి, భాధితులను పోలీస్ స్టేషన్ లో పెట్టి ఇబ్బంది కి గురిచేశారని చెప్పారు. పోలీసుల అండతో, పోలీసులను అడ్డుపెట్టుకొని చంద్రబాబు ప్రభుత్వం మనుగడ సాగించలమని భావించడం పొరపాటన్నారు. వైసిపి శ్రేణులను భాధ పెట్టిన వారు సప్త సముద్రాలు అవతల ఉన్నా, వారిని లాకొచ్చి మీ వంటి పై ఉన్న బట్టలు ఊడదీయడం ఖాయమని హెచ్చరించారు. టీడీపీ నాయకుల మెప్పు కోసం పోలీసులు చేస్తున్న పాపాలు భవిష్యత్ లో అవే వారికి శాపాలు మారుతాయని అన్నారు.ఆ రోజు ఇప్పుడున్న ఏమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ముఖ్యమంత్రి ఎవ్వరూ మీ దగ్గరకు రారని అన్నారు. కనీసం కాపాడే ప్రయత్నం కూడా చేయరనే విషయాన్ని పోలీసులు గుర్తించుకోవాలన్నారు. ఉద్యోగాలు కోల్పోయి వీధిన పడితే అప్పుడు మీకు, మీ కుటుంబాలకు తెలుస్తాయి, ఇప్పుడు వైసిపి నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పడుతున్న బాధ తెలుస్తుందన్నారు. అంతకు పదిరెట్లు బాధ పడే పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. భాధితుల ఫిర్యాదు పై పోలీసులు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలిని, లేకపోతే పోలీసులపై ప్రైవేటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అధికారం అనుభవించిన మంత్రులు, ఎమ్మెల్యేలు దెబ్బలు తింటామే కానీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులకు అండగా ఉంటామన్నారు. అంతేకానీ పార్టీ నాయకులు, కార్యకర్తలను గాలికి వదిలేసిసే ప్రసక్తే లేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

షాదీమంజిల్ పనులను వెంటనే పూర్తిచెయ్యాలి : ఏఐవైఎఫ

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బందులు పడుతున్నారు గత 32 ఏళ్ల నుంచి ఇక్కడ ప్రజల్ని ఏ ఒక నాయకుడు కూడా పట్టించుకోకుండా కేవలం ఓటు బ్యాంకు నే చూస్తున్నారు దీని పైన స్పందించి మంత్రి నారాయణ ఇప్పటికైనా ఈ షాది మందిని పూర్తి చేయాలన్నారు. ఇక్కడ పరిస్థితి చూస్తే చుట్టుపక్కల ఉన్న ఒక కుటుంబం ఈరోజు పెళ్లి చేసుకుంటుంది ఏ విధంగా ఉందో ఒకసారిమంత్రిచూడాలన్నారు.ఈ ప్రాంత ప్రజల పరిస్థితిని అర్థం చేసుకొని వెంటనే మంత్రినారాయణ స్పందించి వీలైనంత తొందరగా ఈషాది మజిల్ పనులను పూర్తి చేయాలని అఖిల భారత యువజన సమైక్య డిమాండ్ చేస్తుందని జిల్లా కన్వీనర్ మున్నా డిమాండ్ చేశారు.

అంగరంగ వైభవంగా ఫ్లెమింగో ఫెస్టివల్ వేడుకలు

సినీ ప్రముఖుల రాకతో జాతరను తలపించిన సూళ్లూరుపేట పురవీధులు

విశాలాంధ్ర- సూళ్లూరుపేట : ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 ను సూళ్లూరుపేట పట్టణంలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో సినీ ప్రముఖుల రాకతో సూళ్లూరుపేట కళాశాల మైదానం జన సముద్రాన్ని తలపిస్తోంది. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ , సులూరుపేట శాసనసభ్యులు నిలవల విజయశ్రీ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్ రెండవ రోజైన ఆదివారం ఎటు చూసినా జన ప్రభంజనంతో క్రిక్కిరిసి పోయింది. కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పలు శాఖల స్టాళ్లు చూపరులను కనువిందు చేస్తోంది. విద్యుత్ కాంతులతో క్రిక్కిరిసిన జనం కేరింతలతో కళాశాల ప్రాంగణం హోరెత్తింది. ఆదివారం సాయంత్రం పలువురు మిమిక్రీ కళాకారులు సినీ తారలు పాల్గొనడంతో ప్రజలు పర్యాటకులు విద్యార్థులు తల్లితండ్రులను ఆకట్టుకునే విధంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలను తిలకించేందుకు నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ దెబ్బల శ్రీమంత్ రెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఉల్లాసంగా బీవీ పాలెం బోటు షికారు

ఫ్లెమింగో పక్షులను సందర్శించి ప్రకృతిని ఆస్వాదించిన విద్యార్థినీ విద్యార్థులు, పర్యాటకులు, ప్రజలు

జిల్లా యంత్రాంగం ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేస్తున్న పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు పర్యాటకులు

అరుదైన పక్షులను వీక్షించి ప్రకృతిని ఆస్వాదించండి: ఎంఎల్ఏ నెలవల విజయ శ్రీ

అన్ని ఏర్పాట్లు చేపట్టి ఘనంగా నిర్వహిస్తున్నాం: జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్

ఈ నెల 18న శనివారం ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 ను సూళ్లూరుపేట నియోజక వర్గంలోని సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి వర్యులు ప్రారంభం చేయడం జరిగిందని, సదరు ఫ్లెమింగో ఫెస్టివల్ కార్యక్రమాలలో భాగంగా అటకాని తిప్ప పులికాట్ రక్షిత కేంద్రం నందు ఫ్లెమింగో పక్షుల వీక్షణ ఏర్పాటు, నేలపట్టు పక్షుల అభయారణ్యం నందు ఫెలికాన్ పక్షుల వీక్షణ ఏర్పాటు, బీవీ పాలెం నందు బోటింగ్, శ్రీ సిటీ నందు పలు మేధావులతో పర్యాటక అభివృద్ధి, పరిశ్రమల అభివృద్ధి పర్యావరణ హిత అంశాలు, పులికాట్ సంరక్షణ తదితర అంశాలపై కాంక్లేవ్ ఏర్పాటు, సూళ్లూరుపేట జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఫ్లెమింగో ఫెస్టివల్ కార్యక్రమాల ప్రారంభ, ముగింపు కార్యక్రమాలు, పలు శాఖల స్టాల్స్ ఏర్పాటు, పలు స్థానిక తదితర సాంస్కృతిక కార్యక్రమాలు, పలు స్థానిక క్రీడలు ఘనంగా నిర్వహించుట కొరకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని, ప్రతి ఒక్కరూ ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 సందర్శన చేసి ఫ్లెమింగో, పెలికాన్ వంటి పలు అరుదైన పక్షులను వీక్షించి ప్రకృతిని ఆస్వాదించండి అని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ మరియు సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ సంయుక్తంగా పేర్కొన్నారు.

ఆదివారం ఉదయం రెండో రోజు ఫ్లెమింగో ఫెస్టివల్ - 2025 సందర్భంగా బీవీ పాలెం వద్ద ఏర్పాటు చేసిన బోట్ లో ఉత్సాహంగా ఉల్లాసంగా షికారు చేస్తూ ప్రకృతిని ఆస్వాదిస్తున్న యువత, విద్యార్థిని, విద్యార్థులు పలువురు పర్యాటకులు, ప్రజలు. విద్యార్థినీ విద్యార్థులతో కలిసి కలెక్టర్ మరియు ఎంఎల్ఏ బోటులో ప్రయాణించి ఏర్పాట్లపైనా, పలు అంశాలపై వారి ప్రతిస్పందనను అడిగి తెలుసుకున్నారు. ఈ ఫ్లెమింగో ఫెస్టివల్ వారి ప్రాంతంలో జరగడం పట్ల నియోజక వర్గ ప్రజలు చాలా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. పలువురు పర్యాటకులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు వారి అభిప్రాయాలు తెలుపుతూ ఇంత అద్భుతంగా ఈ ఫ్లెమింగో ఫెస్టివల్ ను ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ప్రజలు హర్షాన్ని ఈ సందర్భంగా వ్యక్తపరుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులకు చంద్రబాబు నాయుడు గారికి, టూరిజం శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేశ్ గారికి , స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ గారికి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ వివరిస్తూ ప్రతి ఒక్కరికి లైఫ్ జాకెట్ ఏర్పాటుతో, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసి, అన్ని రకాల భద్రతా చర్యల నడుమ బోటు షికారు ఏర్పాట్లను చేసి అరుదైన ఫ్లెమింగో పక్షులను వీక్షించేందుకు వచ్చే ప్రజలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించామని తెలిపారు. జిల్లా యంత్రాంగానికి పలువురు మనసార కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సందర్శకుల కోసం మెడికల్ క్యాంప్ ఉచిత తాగు నీటి సరఫరా చేశారని, స్టాల్స్ చాలా బాగా పర్యాటకుల్ని ఆకట్టుకుంటున్నాయని, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు బాగా ఉన్నాయని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజు, జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి చెన్నయ్య, ఫైర్ సిబ్బంది,స్థానిక తాసిల్దార్ శరత్ బాబు ఎంపీడీవో విజయ్ కుమార్, స్థానిక నాయకులు బొమ్మన శ్రీధర్ పూడి సెల్వం సుధాకర్ జయపాల్,రవి అధికారులు ఉన్నారు.



బ్రహ్మదేవంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర-ముత్తుకూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు చేపట్టాలని జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. మండలంలోని బ్రహ్మదేవం పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి తిరుపతి పార్లమెంటరీ కమిటీ గౌరవ అధ్యక్షులు, జిల్లా బ్రాహ్మణ సంఘం నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకపోగా, కనీసం పారిశుధ్య పనులను కూడా పంచాయతీలలో చేయనీయకుండా పంచాయతీలకు వచ్చిన నిధులను సైతం స్వాహా చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం ఒకవైపు విద్య, ఉపాధి, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తూనే, మరోవైపు క్రింది స్థాయిలో పారిశుధ్యం మెరుగుపడితేనే గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అందువల్లే ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం కింద ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, పంచాయతీలలోనూ అధికారులు నాయకులు కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే సర్వేపల్లి నియోజకవర్గం లో స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, అలాగే ఆయన పిలుపుమేరకు పంచాయతీలో కూడా పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ సుధాకర్, కలికి మధుసూదన్ రెడ్డి, బొబ్బేపల్లి అంకయ్య, దయాకర్ రెడ్డి పసుపులేటి లక్ష్మీప్రసాద్, ఎం గోపాలయ్య పంచాయతీ సెక్రటరీ లెనిన్, నిరంజన్ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు నిలయంగా కొండాపురం ఎన్టీఆర్ కాలనీ.!

విశాలాంధ్ర-కొండాపురం : మా మొర ఆలకించండి మహాప్రభో అంటూ వేడుకుంటున్నారు.. కొండాపురం ఎన్టీఆర్ కాలనీ వాసులు. పేరుకు మండల కేంద్రంలో ఉంటున్నా కనీసం నడిచేందుకు కూడా

సరైన దారి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏడాది క్రితం ఈ కాలనీలో పలువురికి స్థలాలు కేటాయించగా వారు ఇల్లు కట్టుకున్నారు. వారికి స్థలాల కేటాయించిన అధికారులు సరైన దారిని ఏర్పాటు చేయలేదు. ఉన్న కొద్దో గొప్ప దారిలోనే ఇంతకాలం నడక సాగించారు. నేడు ఆ దారి కూడా పిచ్చి మొక్కలతో, కంపచెట్లతో నిండిపోయింది. కనీసం నడిచేందుకు కూడా దారి లేక మూసుకుపోయింది. పిల్లలు స్కూలుకు వెళ్లాలన్నా ఇబ్బందులు పడుతున్నారు. ఇక వృద్ధుల పరిస్థితి వర్ణనాతీతం. రాత్రి వేళల్లో వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారులను సంప్రదించి తమ సమస్యలను విన్నవించినా పట్టించుకోవట్లేదని కాలనీవాసులు తీవ్ర ఆవేదనను వెలిబుచ్చుచున్నారు. అధికారులు స్పందించి వెంటనే తమ కాలనీకి సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారు.

ఘనంగా యోగి వేమన జయంతి వేడుకలు

విశాలాంధ్ర-గుడ్లూరు : గుడ్లూరులోని మండల పరిషత్ కార్యాలయంలో యోగి వేమన జయంతి వేడుకలు ఆదివారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ యోగి వేమన జయంతి సందర్భంగా శ్రీ యోగి వేమన జయంతిని ప్రభుత్వ వేడుకగా నిర్వహించవలసినదిగా ఆదేశించారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వై.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు సర్పంచ్ శంకర్, గుండ్లపాలెం, వెంకంపేట సర్పంచులు, స్థానికులు పాల్గొన్నారు.

అన్నప్రసాదానికి 4లక్షల1 రూపాయి విరాళం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : పవిత్ర పుణ్యక్షేత్రం అయిన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహాస్వామి దేవస్థానం లో ప్రతి శనివారం జరిగే అన్నప్రసాదన కార్యక్రమానికి నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం రాచవారిపల్లి గ్రామానికి చెందిన బడే మాల్యాద్రి రెడ్డి, సుదర్శనమ్మ (లేట్)4లక్షల 1రూపాయి లను ఆలయ కార్యనిర్వాహనాధికారి, ఉపకమీషనర్ కె వి. సాగర్ బాబుకు శనివారం విరాళం అందజేశారు.ఈ సందర్భంగా ఆలయఅధికారి మాట్లాడుతూ లక్ష్మీ నరసింహాస్వామి వారి కృప కటాక్షములు మీ కుటుంబానికి ఎల్లవేలా ఉండాలని ఆకాక్షించారు.

ఫ్లెమింగోపై కవి సమ్మేళనం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పెన్నా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఫ్లెమింగో పక్షులని ఆహ్వానిస్తూ కవితలు చదివారు డాక్టర్ ఎస్ఆర్కే విశ్వాసాయి స్కూల్లో జరిగిన ఈ కవి సమ్మేళనం గోవిందరాజు సుభద్రా దేవి నిర్వహించారు.పెన్నా రచయితల అధ్యక్షురాలు సుభద్రా దేవి మాట్లాడుతూఉభయ జిల్లాలకుఈపక్షులపండగ అదనంగాసంక్రాంతి పండుగ తర్వాత జాతిమతకులబేధాలు లేకుండా ఆహ్లాదంగా జరుపుకునే పండుగ అన్నారు. పర్యావరణ అనుకూల వాతావరణం ఈ పక్షులకు విడిది అవుతోంది.చుట్టూ ఉన్న గ్రామాల ప్రజలు ప్రసవానికి వచ్చిన కుమార్తెల వలె జాగ్రత్తగా చూసుకుని వాటిని సకుటుంబసమేతంగా పిల్లా పాపలతో పంపడంలాగా ఆనంద పడతారన్నారు. అందరూ విడిది చేసిన ప్రదేశాలని కుటుంబాల తో సందర్శించి

నపుడు మనసు ఆనందంతో పులకరిస్తుంది. అదిఅనుభవంలో తెలుస్తుందన్నారు.కల్లా కపటం లేని పక్షులు ముని జపం చేస్తూ స్వార్థం తెలియని కళా జాతరహనీమూన్ లోయుయల లూగుతూ ప్రణయ కావేరి లాగా సరస్సులువాటి ఆనందానికి ఆటపట్టులౌతాయి అని తమ కవితలతో అవ్వా రు శ్రీధర్ బాబు. ఇంద్రగంటి మధుసూదన రావు. పల్లపూరాము.హస్తి లక్ష్మణ్ రాజు ఇనకోటిరవికుమార్.నాగేశ్వరమ్మ .మాధవసుధ కూనిఅంక బాబుగండికోట సుధీర్ శేషమ్మ ములుగులక్ష్మి, మక్తాల నరేంద్ర.సురేంద్రనాథ్.ఇసానాక దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు చిరుసత్కారంతో కార్యక్రమం ముగిసింది.

ప్రధానమంత్రి మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బీజేపీ నేతలు

విశాలాంధ్ర -కావలి : భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని పట్టణంలోని పలు ప్రాంతాలలో వీక్షించడం జరిగింది. ప్రధానమంత్రి మన్‌కీ బాత్ కార్యక్రమంలో పలు విషయాలను ప్రస్తావించారు. మహా కుంభమేళ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రస్తావించారు. పేదలు ధనవంతులు అందరూ మహాకుంభమేళాలో ఏకమవుతున్నారని తెలిపారు చారిత్రాత్మకమైన మతపరమైన కార్యక్రమాల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం అభినందనీయమని ఆ సంస్కృతి సాంప్రదాయాలు పాటించాలని ప్రధాని తెలిపారు. ఈసారి గణతంత్ర దినోత్సవం చాలా ప్రత్యేకమైనదని ప్రధాని మోదీ తెలిపారు. భారత గణతంత్ర 75వ వార్షికోత్సవం జరుపుకుంటున్నామని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతుందని తెలిపారు. అయోధ్యలోని రామ మందిరంలో రాములల్లాకు రామ ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు వారసత్వాన్ని కాపాడుకోవాలని స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రధాని మోదీ తెలిపారు. పిక్సెల్ ప్రైవేట్ ఉపగ్రహం అతి పెద్ద అచీవ్మెంట్ అని ప్రధాని మోడీ అన్నారు. స్పేస్ డాకింగ్ విజయవంతం అయినందుకు ఇస్రోను ప్రధాని మోడీ మన్ కి బాత్ వేదికగా అభినందించారు. స్పేస్ డాకింగ్ చేసిన ప్రపంచంలోనే నాలుగో దేశంగా భారత్ అవతరించిందని తెలిపారు. ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం అని ప్రధాని నరేంద్ర మోడీ గుర్తు చేశారు. ఎన్నికల సంఘం మన ఓటింగ్ ప్రక్రియను ఆధునికరించిందని తెలిపారు. స్టార్టప్ ఇండియా అనే కార్యక్రమాన్ని ఇటీవలే తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేస్తుందని తెలిపారు. మనం స్టార్టప్ సంస్కృతి పెద్ద నగరాలకే ఫలితం కాదని అన్ని చోట్లకు విస్తరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఒకటవ పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్, జిల్లా టెలికం అడ్వైజర్ కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం, మట్ట మల్లికార్జున, అరవింద్, కార్తీక్, శ్యాం సుధీర్ తదితరులు పలు ప్రాంతాలలో పాల్గొన్నారు.

పంటపాలెంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండలంలోని పలు పంచాయతీలలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నాయకులు అధికారులు ఘనంగా పంటపాలెంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు పల్లం రెడ్డి శ్రీధర్ రెడ్డి, శ్యాం ప్రసాద్ రెడ్డి, సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు, సచివాలయ కార్యదర్శి చలపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఆలపాక సీనయ్యలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తుందన్నారు. అయితే పారిశుధ్యంపై స్థానికంగా ఉన్న ప్రజలతో మమేకమై పారిశుద్ధ్యన్ని మెరుగుపరిచే తప్ప అభివృద్ధి సాధ్యం కాదని గుర్తించిన ప్రభుత్వం కింది స్థాయిలో ప్రజలను పారిశుద్ధ్యంలో భాగస్వాములను చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా తడి చెత్త పొడి చెత్త ఎలా వేరువేరుగా వేయాలన్నారు.స్థానిక ప్రజలతో కలిసి పంచాయతీలోని వీధి వీధి తిరిగి చెత్తను క్లీనింగ్ చేశారు. ప్రతి మూడవ శనివారం ఈ కార్యక్రమం పంచాయతీ పరిధిలో చేపట్టడం జరుగుతుందని వారు ప్రజలకు తెలిపారు. పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమం చేపట్టడంతో స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్‌లో పనిచేయాలి

విశాలాంధ్ర - ముత్తుకూరు: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు ఆర్థిక పనిచేయాల్సి ఉంటుందని కృష్ణపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్, కృష్ణపట్నం స్టేషన్ ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డిలు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం కింద వారి వారిపరిధిలో పారిశుద్ధ్యపు పనులు చేపట్టాలన్నారు. అప్పుడే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన లక్ష్యం నెరవేరుతుందని చెప్పారు. సర్కిల్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్లో ప్రతి మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని సీఐ రవి నాయక్ తెలిపారు. కృష్ణపట్నం పోలీస్ స్టేషన్లో రికార్డు గదులను, స్టేషన్ బయట పారిశుద్ధ్య పనులను చేపట్టినట్లు తెలిపారు.

పొగమంచు.. ఆదమరిస్తే కొంపముంచు.!

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మం డలంలో రోజు రోజుకు చలి తీవ్రత పెరి గి పొగమంచు కమ్మేస్తుంది. ఉదయం 9:00 గంటలవరకు రహదారులపై దట్టమైన పొగమంచు కమ్ముకుంటుం డడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. వాహనాల్లో ప్రయానించే సమ యంలో ఈ పొగమంచు కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు గుర్తించలేక ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ పొగమంచు కారణంగా ఆరోగ్యకరమైన సమస్యలు సైతం తలెత్తు తున్నాయి. పొగమంచుతో పాటు చలి ప్రభావం అధికమవుతుంది. ఉదయం 9:00 గంటల వరకు బానుడు కనిపించకపోవడంతో ప్రజలు, వాహనదారులు రోడ్లపైకి రావడానికి విముకత చూపారు. పలు ప్రాంతాల్లో పొగమంచు ప్రభావంతో రోడ్లు ఖాళీగా దర్శనమిచ్చాయి.

మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి శనివారం ఆదాయం రూ.11,75,113

విశాలాంధ్ర-వలేటివారిపాలెం :మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీలో కొలువుదీరిన మాలకొండ శ్రీమాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాన్ని దర్శించుకొనేందుకు రాష్ట్రం నలుమూలలనుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కలు తీర్చుకొన్నారు. ఈ శనివారం భక్తుల ద్వారా వివిధ రూపాలలో దేవస్థానానికి వచ్చిన ఆదాయం రూ.11,75,113 అని ఉపకమిషనర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.వి.సాగర్ బాబు తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ,11,150లు, కుంకుమార్చన ద్వారా రూ.22,080లు, తలనీలాలద్వారా రూ54,075లు,వాహన పూజలద్వారా రూ.4,380లు, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.4,69,700లు, స్థల పురాణం ద్వారా రూ.840లు,రూము అద్దెలు ద్వారా రూ.32,830లు, కవర్లు ద్వారా రూ.8,400, లడ్డూ ప్రసాదం ద్వారా రూ1,65,005లు,అన్న ప్రసాదం ద్వారా రూ.3,85,553లు, రూ.20,100 వివాహాల ద్వారా, రూ.1000లు వచ్చాయి. మొత్తం రూ.11,75,113 ఆదాయం లభించినట్లు ఉపకమీషనర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.వి.సాగర్ బాబు తెలిపారు.

ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : శ్రీకాకుళం జిల్లాలో ఫిబ్రవరి 6నుండి9 వరకు జరిగే ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు చేకూరి దుర్గాప్రసాద్, బొజ్జ చంద్రమోహన్‌లు తెలిపారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, సహాయ కార్యదర్శి పి. బాలకోటయ్యలు మాట్లాడుతూ అఖిల భారత యువజన సమాఖ్య ప్రతినిత్యం యువతకై పోరాడుతూ వారి హక్కుల సాధనకై నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నమ్మబలికి గద్దెనెక్కిన అనంతరం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లేదని అలాంటి సందర్భంలో ఏఐవైఎఫ్ పోరాట ప్రతిమ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించుటలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని వారు తెలిపారు. శ్రీకాకుళంలో జరిగే ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుండి యువతీ యువకులు విరివిరిగా పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ గౌరవ అధ్యక్షులు యర్రంశెట్టి ఆనందమోహన్, నాయకులు అనిల్, కృష్ణ, రవి, సిపిఐ నాయకులు రాము, అంజయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మడమనూరులో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-మనుబోలు: మండలంలోని మడమనూరులో ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల నాయకులు ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఎన్టీఆర్ రాజకీయాల్లో సినిమా రంగాల్లో చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. గత ఎన్నికల్లో మడమనూరు గ్రామంలో టిడిపి తిరుగులేని మెజార్టీ సాధించిందని తాము ఏళ్ళ వేళల మడమనూరు గ్రామ ప్రజలకు రుణపడి ఉంటామని అదే విధంగా ఏ అభివృద్ధి కార్యక్రమం వచ్చిన మడమనూరుకి ప్రాధాన్యత ఇస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నూనె లక్ష్మయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉడతా విజయ్, పొన్నూరు రామకృష్ణయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అందువల్లే ఆయన ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని అన్నారు. అంతకుముందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల ఎస్సీ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కనుపూరు కాలువ ప్రాజెక్టు చైర్మన్ వద్దినేని మస్తాన్ నాయుడు, మైనారిటీ నాయకులు మాసూం సాహెబ్ , మధు నాయుడు, దొడ్డపునేని రామానాయుడు, మేడికొండ రామానాయుడు,పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ ర్యాలీ

విశాలాంధ్ర -మనుబోలు:ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని మనుబోలు ఎంపీడీవో జలజాక్షి ప్రారంభించారు.స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమం పై ప్రజలలో అవగాహన కల్పిస్తూ ఎంపీడీవో కార్యాలయం వద్ద నుండి వపురవీధుల్లో ర్యాలీ చేసి మానవహారం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమం ప్రతి నెల మూడో శనివారం అన్ని గ్రామ పంచాయతీలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని. ప్రతి నెల ఒక కార్యక్రమంతో పాటు 12 నెలల పాటు వివిధ కార్యక్రమాలు ఈ ప్రోగ్రాం కింద చేపడతామన్నారు. ఎంపీపీ వజ్రమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేందుకు కృషి చేయాలన్నారు ముఖ్యంగా మహిళలు ఎంతటి కార్యక్రమాన్ని అయినా విజయవంతం చేస్తారని చెప్పారు. పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యకరంగా ఉంటామని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచి పద్మమ్మ, పంచాయతీ కార్యదర్శ గరుడయ్య , ఏపీవో రాజమ్మ సచివాలయ సిబ్బంది, ఎఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది,హౌసింగ్ సిబ్బంది శరత్ శ్రీను,వెలుగు సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది శేషు ,రమేష్, పాల్గొన్నారు.

భయభ్రాంతులు సృష్టిస్తున్న టీడీపీ నేతలు

కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆగ్రహం

విశాలాంధ్ర-కావలి : వైసిపి నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులపై టిడిపి నాయకులు కిరాతకంగా దాడులు చేస్తూ భయభ్రాంతులు సృష్టిస్తున్నారని, టిడిపి నాయకుల దాడులను తాము చూస్తూ ఊరుకోమని కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. కావలిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కావలి నియోజకవర్గంలోని బోగోలు మండలం ఏనుగులుబావి పంచాయతీ కోళ్లదిన్నె గ్రామంలో ఆలయం విషయంలో ఎప్పుడో తలెత్తిన వివాదాన్ని మనసులో పెట్టుకొని టిడిపి నాయకులు తమ వైసిపి నాయకుడైన పల్లెబోయిన శ్రీనివాసులురెడ్డి బైక్ పై పోతుంటే అడ్డగించి దాడి చేశారని అన్నారు. టిడిపి మూకల దాడిలో గాయాలవడంతో తమ వైసిపి నాయకుడు చికిత్స కోసం కావలిలోని ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చారని అన్నారు. దాడి చేసిన టిడిపి మూకలు కావలికి వచ్చి ఆస్పత్రిలో ఉన్న తమ పార్టీ నాయకుడిపై బహిరంగంగానే పది మంది కలిసి అమానుషంగా దాడి చేశారని చెప్పారు. టిడిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కావలి నియోజకవర్గంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులపై ఉద్దేశపూర్వకంగా కక్ష్య సాధింపు చర్యలకు విశృలంఖంగా పాల్పడుతున్నారని చెప్పారు. దాడుల నుంచి కాపాడాల్సిన భాధ్యత ఉన్న పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తూ, దాడులు చేస్తున్న టిడిపి నాయకులకు వత్తాసు పలుకు తున్నారని తెలిపారు.నెల్లూరు జిల్లా వైసిపి అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి లు కావలి డిఎస్పి శ్రీధర్ ను కలిసి కేసులు గురించి చర్చించారు.

గిరిజనులు అందరు సంఘటితం

కావాలి : మేయర్ స్రవంతిజయవర్ధన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : విజయవాడ తుమ్మలపల్లి కలాక్షేత్రంలో జరిగిన గిరిజన సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి ముప్పావరాపు వెంకయ్యనాయుడు, రాష్ట్ర ఎస్‌టి కమిషన్ చైర్మన్ శంకరావుతో కలిసి నెల్లూరు నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ స్రవంతిజయవర్ధన్ మాట్లాడుతూ గిరిజనులందరు ఒక్కతాటి పైకి వచ్చి జాతి అభివృద్ధి కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు, గిరిజన జాతి అభివృద్ధి చెందాలి అంటే మన భావితరాలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలని, ప్రభుత్వాలు అందించేప్రతిఅవకాశన్నిఉపయోగించుకోవాలని అన్నారు, రాజకీయాలకు అతీతంగా మనమందరం కలిసి భవిష్యత్ లో అడుగులు వేయాలని అన్నారు.

ఒకేచోట ఒకే తరహాలో రెండు ప్రమాదాలు

నిప్పో సెంటర్ సాయిబాబా గుడి వద్ద

ఒకే తరహాలో ప్రమాదాలు..

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :నెల్లూరు నగరం లోని నిప్పో సెంటర్ లో ఆర్టీసీ అయ్యప్ప గుడికి వెళ్లే ప్రధాన రహదారి నుండి పొదల కూరు రోడ్డుకు వెళ్లేందుకు క్రాస్ రోడ్ వుంది,ఈ రోడ్డు క్రాస్ చేసే క్రమంలో సుమారు 11 గంటల సమయంలో మొదట ఒక స్కూటీ మీద వెళుతున్న ఇద్దరు మహిళలు రోడ్ క్రాస్ చేస్తున్నారు.ఈ క్రమం లో అయ్యప్ప గుడి వైపు నుండి ఆర్టీసి వైపుకి వెళ్ళే మరో స్కూటీ నీ ఢీ కొనడంతో స్కూటీ లో ప్రయాణిస్తున్న ఒక మహిళ కు తల కు స్వల్ప గాయాలు అయ్యాయి. అనంతరం మధ్యాహ్నం 2. 30 గంటల సమయంలో అదే తరహాలో ఒక ఆటో పొదలకూరు రోడ్డు వైపు వెళ్లేందుకు రోడ్డు క్రాస్ చేసే క్రమంలో అటు వైపు వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొంది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న మహిళ కాలికి గాయాలు అయ్యాయ..ఇదే ప్రాంతంలో పార్కింగ్ విషయంలో ఆటో వ్యక్తికి కారు గల వ్యక్తికి స్వల్ప వివాదం జరిగింది..చివరికి అన్నీ ఘటనల్లో స్వల్ప వాగ్వివాదం, గొడవల తర్వాట తర్వాత ఎవరిదారిలో వాళ్ళు వెళ్ళిపోయారు దీంతో ఆ ప్రాంతం లోని దుకాణం దారులు స్థానికులు ఈ రోజు ఈ ప్రాంతంలో ఏమైందో అని హడలి పోతున్నారు.

ఐటా నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-ఉదయగిరి : ఆల్ ఇండియా ఐడల్ టీచర్స్ అసోసియేషన్ ఐటా అధ్యక్ష కార్యదర్శులను జిల్లా ఎన్నిక పరిశీలకు సమక్షంలో నూతన కమిటీను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఆదివారం స్థానిక జమాతే ఇస్లామీ హింద్ కార్యాలయంలో సమావేశమును నిర్వహించి ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యాయులు ఏస్.ఫయాస్ ని అధ్యక్షునిగా ఎస్.లియాఖత్ అలీ ని ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అనంతరం ఉపాధ్యక్షులుగా ఎస్.రఫీ, ఎస్.ఎండీ.ఖలీల్ లను జాయింట్ కార్యదర్శులుగా ఎస్.నాయబ్ రసూల్ ఎస్.మసూద్ లను మదరసా కార్యదర్శిగా సయ్యద్ అఫ్రాజ్, కోశాధికారిగా ఎస్.నసురుల్లాహ్ లను గౌరవ అధ్యక్షులుగా ఇస్మాయిల్ సాహెబ్ ను ముఖ్య సలహాదారునిగా ఎస్.మున్నాను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఎస్.ఫేయాజ్ మాట్లాడుతూ ఐటా ఉపాధ్యాయుల హక్కులే కాకుండా వారి బాధ్యతలను కూడా గుర్తు చేస్తుందన్నారు. విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పించే ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శంగా ఉం డాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలన నిర్వా హకులు ఐటా మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.అబ్దుల్ రజాక్, మాజీ జాతీయ కార్యదర్శి ఎస్.షాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు మండలంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

మండల పశు వైద్యులు డాక్టర్ ఎస్. సుధాకర్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :ఉచిత పసుపు వైద్య శిబిరాలు ఈనెల 20 నుండి 31వరకు పంచాయతీలలో జరుగుతుందని మండల ఇంచార్జి పశు వైద్యులు డాక్టర్ యస్. సుధాకర్ తెలియజేసారు 20న మాచవరం, కోవూరు 21న పాలూరు, పందలపాడు 22 శ్రీరంగరాజపురం, జిల్లలమూడి 23 మోపాడు, నరిశెట్టివారిపాలెం 24కొండముడుసుపాలెం కొండికందుకూరు 25 అనంతసాగరం, విక్కిరాలపేట 27 మహాదేవపురం, బలిజ పాలెం 28 ఓగూరు, కమ్మవారిపాలెం 29కంచరగుంట జి. మేకపాడు 30 పలుకూరు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు.ఈ శిబిరంలో దూడలు, గేదెలకు డివార్మింగ్ మందులు గొర్రెలు, మేకలలో నట్టల నివారణ మందులు బొబ్బ రోగం రాకుండా ముందస్తుగా టీకాల కార్యక్రమం వుంటుందన్నారు. ఈ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలలో జరుగును కావున మండలంలోని పశు పోషకులు, గొర్రెల, మేకల పెంపకందార్లు సద్వినియోగం చేసుకోవాలని తెలిజేశారు.